# రాళ్ళలోపల పూలు పూసిన రామ మందిర లీల

## శ్రీమతి సరస్వతి భట్టార్ గారి సౌజన్యంతో

పదకొండవ శతాబ్దంలో నిర్మించబడిన వరంగల్ జిల్లాలోని అత్యద్భుత రామప్ప దేవాలయం గురించిన పాట ఒకటి ఇదిగో



రాళ్ళలోపల పూలు పూసిన రామ మందిర లీలా

ఆ రామ సుందర హేల

రాళ్ళలో హృదయాలు పూసిన

రాసకేళీ కాదా ఆ రామసుందర లీల (రాళ్ళలోపల)

నిన్నటిదా మొన్నటిదా

నిన్నటిదా మరి మొన్నటిదా

యిది యెన్ని జన్మల గాధా

కళాదేవతల కళాణిచూపుల కాలం బందీ కాదా (రాళ్ళలోపల)

అలలా, కావివి ఉలి తాకిడికి

గల గల పొంగిన శిలలూ

శిలలా కావివి ఆకృతి దాలిచి

నిలిచిన బంగరు కలలు (రాళ్ళలోపల)

తరాల కిందటి పురాణ కథలు

శాస్త్రం మతము సమస్త కళలు

తన యెదలోనే దాచుకున్నది

కనులున్న వారి చూడు మన్నది

రాళ్ళలోపల పూలు పూసిన రామ మందిర లీలా

ఆ రామ సుందర హేల

రాళ్ళలో హృదయాలు పూసిన

రాసకేళీ కాదా ఆ రామసుందర లీల

Keywords: lalita sangItam, lalita sangIta pATalu, SrImati saraswati bhaTTAr, All India Radio Yuva vANi kAryakrama prasAramulu, lalita sangeetam, light music songs from all India rADio, rAmappa dEvAlayam, warangal jillA, rAmamandira leelA, tarAla kindaTi purANa kathalu, SAstram matam, yeda, kanulunna vArini, Silalu, alalu, AkRti